# అవ్వా నీకేం కాదు.. నేనున్నా..

**జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్**



ఎన్నికల కదన రంగంలో దూసుకెళ్తున్న జగిత్యాల అభ్యర్థి, డాక్టర్ ఎం సంజయ్, ఆపదంలో ఉన్న వారికి అభయమిస్తున్నారు. వీలు చిక్కినప్పుడల్లా పేదలకు వైద్య సేవలందిస్తూనే, ప్రమాద బాధితులకు ధైర్యాన్నిస్తున్నారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన అబ్బాడి లింగవ్వ ప్రమాదవశాత్తూ కిందపడిపోవడంతో కాలువిరిగింది. స్థానిక దవాఖానలో చేరింది. విషయం తెలుసుకున్న డాక్టర్ సంజయ్ శనివారం దవాఖానకు వెళ్లి లింగవ్వను పరామర్శించారు. 'అవ్వా ఎట్లున్నది' అని అడిగి తెలుసుకున్నారు. 'నీకేం కాదు.. నేనున్నా' అంటూ భరోసా ఇచ్చారు.

**- జగిత్యాల రూరల్, నవంబర్ 4**

నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

WANTED



★మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్నవారికి సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలో మండలాల వారీగా పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Good Salary, Age: 35 సం||ల లోపు, సిరిసిల్ల. సెల్: 6301989213, 9100834636. NTK-000

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

★ఏరియా వైస్ మార్కెటింగ్ పీపుల్ కావలెను. M/F మీ ఏరియాలో పని చేయడానికి వ్యాపార అవకాశం డిస్ట్రిక్ట్ మండల్ ఏజెంట్స్ కావలెను. డైరెక్ట్ కంపెనీ, P/F టైం. Ph: 9550202447. NT-320317

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999. NT-320244-All

PLOT FOR SALE



★భువనగిరి YTDA అప్రూవ్డ్ ప్లాట్స్ బసవపూర్ రిజర్వాయర్ ఎదురు 160 అడుగుల రోడ్డు ఫేసింగ్‌తో 500 Mtrs to RRR 60% Bank Loan. సంప్ర|| సెల్: 7382143246 NTK-316679

★Luxury Villas at Turkapally Facing, Karimnagar Highway, close to Engg. Colleges, Medical Colleges, Universities. 7680043969. NT-320329

వర్కర్స్ కావలెను

★స్టార్ మెన్స్ పార్లర్‌లో పనిచేయుటకు ఇద్దరు లేదా ముగ్గురు వర్కర్స్ కావలెను. జీతం: 12 వేల నుండి 18 వేల వరకు ఇవ్వబడును. కళాభారతి ఎదురుగా , కరీంనగర్ సెల్: 9985228626 NTK-316662

సంపాదించుకోవచ్చు

★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం|| చేతివ్రాత ద్వారా నెలకు 10 వే||ల నుండి 15 వే||ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084. NTK-306950

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
FOR SALE
EDUCATION
TO-LET
HEALTH CARE
REAL ESTATE
AUTO MOBILES
BUSINESS OFFER

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు

" పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

# ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ కొరడా

**• 5 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 25 కేసులు**



పట్టుబడిన మద్యంతో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు

రాంనగర్, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మద్యం అక్రమ నిల్వలకు సంబంధించి ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. కరీంనగర్ అర్బన్, రూరల్, తిమ్మాపూర్, హుజూరాబాద్, జమ్మికుంట స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించి ఇప్పటి వరకు 25 కేసులు నమోదు చేసి 19 మందిని అరెస్ట్ చేసినట్లు సీఐ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ కేసుల్లో ఇప్పటి వరకు 835 మద్యం సీసాలు, 39 బీర్లు, 606 గ్రాముల గంజాయి, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని, మూడు బార్లపై నిబంధనలు ఉల్లంఘన కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఐ శ్రీనివాస్, మోసిన్, కుమార్, ఖాసీంబి పాల్గొన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ ఉంచితే సంబంధించిన సమాచారాన్ని 8712658807 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులపై కేసు

- **ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై నమోదు చేసిన పోలీసులు**

మానకొండూర్ రూరల్, నవంబర్ 4 : మానకొండూర్ మండలంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘనపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితో పాటు నాయకులపై శనివారం రాత్రి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన సతీమణి డాక్టర్ అనురాధ, ఎంపీపీ ముద్దసాని సులోచన, మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి శనివారం మానకొండూర్ మండలంలోని జగ్గయ్యపల్లి, శ్రీనివాస్‌నగర్ గ్రామాల్లో ప్రచారాన్ని చేపట్టారు. కానీ, వీరు తీసుకున్న పర్మిషన్ డోర్ టూ డోర్‌కు ఉండగా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి, సుమారు 40 మంది కార్యకర్తలతో ర్యాలీ తీశారు. ఈ విషయమై మండల ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి సీహెచ్ కిరణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ రాజ్ కుమార్ తెలిపారు.

# ధర్మపురిలో కాంగ్రెస్ దౌర్జన్యం

- **బీఆర్ఎస్ ప్రచార రథంపై దాడి**
- **మ్యానిఫెస్టో ఫ్లెక్సీ చించివేత**
- **డ్రైవర్‌ను బెదిరించి, పాటల సిడీ పెన్‌డ్రైవ్ అపహరణ**




ధర్మపురిలో కాంగ్రెస్ కార్యకర్తలు చించివేసిన ప్రచార రథం ఫ్లెక్సీ

ధర్మపురి, నవంబర్ 4: ధర్మపురిలో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారు. బీఆర్ఎస్‌కు జనంలో వస్తున్న ఆదరణను ఓర్వలేకపోతున్నారు. శనివారం ధర్మపురిలో బీఆర్ఎస్ ప్రచార రథం దాడిచేసి, పెన్‌డ్రైవ్ లాక్కున్నారు. డ్రైవర్ రాజు, బీఆర్ఎస నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మపురి పట్టణంలో బీఆర్ఎస్ ప్రచార రథం శనివారం వాడవాడనా తిరుగుతున్నది. నంది చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ప్రచార రథం ప్రచారం చేస్తుండగా, అక్కడున్న కాంగ్రెస్ నాయకులు ఒక్కసారిగా రథంపై దాడికి దిగారు. మ్యానిఫెస్టో ఫ్లెక్సీని చించేశారు. డ్రైవర్ నాయిని రాజుపై దౌర్జన్యం చేసి రథంలో ఉన్న పాటలకు సంబంధించిన పెన్ డ్రైవ్‌ను లాక్కున్నారు. అక్కడితో ఆగకుండా రథాన్ని బైకులతో వెంబడించారు. అప్రమత్తమైన డ్రైవర్, రథాన్ని దగ్గరలో ఉన్న బీఆర్ఎస్ కార్యాలయానికి తరలించాడు. అప్పుడే బీఆర్ఎస్ కార్యకర్తలు బయటికి వస్తుండగా, కాంగ్రెస్ కార్యకర్తలు చూసి అక్కడి నుంచి పరారయ్యారు. కాగా, దాడి ఘటనపై బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# బీఆర్ఎస్‌కు మద్దతుగా ఎంఐఎం ప్రచారం

- **ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గులాం అహ్మద్ హుస్సేన్**

కలెక్టరేట్, నవంబర్ 4: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించాలని, ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆపార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని దారుసలాంలో నిర్వహించిన పెద్దపల్లి, రామగుండం ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా హుస్సేన్ మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఇప్పటికే తమను సంప్రదించగా, ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించామన్నారు. తమ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో తమ పార్టీ నేతలు, కార్యకర్తలు కూడా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. సమీక్షలో అడ్వకేట్ ఇమ్రాన్, ముఖీమ్, మీర్ జాకీర్‌అలీ, ఇమ్రాన్, నాయబ్, నసీర్ నాయకులు పాల్గొన్నారు.



ఎంఐఎం నాయకులతో సమీక్షిస్తున్న ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గులాం అహ్మద్‌హుస్సేన్